విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 05 సెప్టెంబర్ 2024 8 పేజీలు

వరద సహాయ చర్యల్లో వివక్ష

- పెత్తందారులకు పాలప్యాకెట్లు, బిస్కెట్లు, కేకులు, వేడివేడిగా భోజనాలు
- దళిత పల్లెలకు నీరుగారుతున్న పులిహోర ప్యాకెట్లు
- రోజంతా ఆహారం అందక ఆకలితో అలమటించిన పల్లెజనం
- జనరేటర్ల ఏర్పాటుతో వెలుగు కాంతుల్లో అగ్రవర్ణాల కాలనీలు
- అంధకారాల్లో ఎస్సీ పల్లెలు

విశాలాంధ్ర బ్యూరో – బాపట్ల : బాపట్ల జిల్లాల్లో వరద ముంపుకు గురైన లంక గ్రామాల్లో జరుగుతున్న సహాయ చర్యల్లో తీవ్ర వివక్ష కొనసాగుతుంది. సుమారు 20కి పైగా లంక గ్రామాలు వరద ముంపునకు గురై బతుకు జీవుడా అంటూ కాలం గడుపుతున్నారు. కానీ వారికి అందుతున్న సహాయ చర్యల్లో తీవ్ర వివక్ష కనపడుతుంది.

– వరద ముంపు లంక ప్రాంతాల్లో బాధితులకు అందిస్తున్న భోజనంలో అధికార యంత్రాంగం తీవ్ర వివక్ష చూపిస్తున్నట్లు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఒకే గ్రామంలో నివాసం ఉండే పెత్తందారులకు వేరుగా పేదలకు వేరుగా భోజనం అందించటంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. అగ్రవర్ణాల ప్రజలకు, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి వేరు వేరుగా బోట్లలో ఆహారం పంపిస్తున్నారు. ఎస్సీలు నివాసం ఉండే పల్లెల్లోకి కేవలం పులిహోర ప్యాకెట్లు మాత్రమే వెళుతుండగా అగ్రవర్ణాలు నివాసం ఉండే ప్రాంతంలోకి పాల ప్యాకెట్లు, బిస్కెట్లు, వేడి వేడిగా భోజనం ఏర్పాటు చేసి పంపిస్తున్న పరిస్థితి నెలకొంది. ఒకే ప్రాంతంలో నివాసం ఉండే వారికి వేరు వేరు బోట్లలో ఆహారం అధికార యంత్రాంగం అందించటంపై తీవ్ర విమర్శలకు దారితీస్తుంది.

– కొల్లూరు మండలం పెదలంక గ్రామంలో అగ్రవర్ణాలకు తొలుత ఒక బోటులో ఆహారం తాగునీరు పంపించటం, అదే గ్రామంలో ఉన్న ఎస్సీ పల్లెకు వేరొక బోటులో తరువాత పంపిస్తున్న పరిస్థితి నెలకొంది. ఒకే గ్రామంలో నివాసం ఉంటున్న రెండు సామాజిక వర్గాల వారికి వేరు వేరు ఆహార పదార్థాలు, విడి విడిగా పంపించటం తీవ్ర చర్చనీయంశమైంది. కొంతమంది ఎస్సీవాసులకు ఒకరోజంతా ఆహారం అందక ఇబ్బందులు పడ్డారు.

– రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ తన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, కలెక్టర్ వెంకటమురళి, జిల్లా ప్రత్యేకాధికారి శేషగిరిబాబు ప్రతిరోజు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ కృష్ణనది కట్టకు గండ్లు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. లంక గ్రామాల్లో ముంపుకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా నిత్యం జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే వరద ముంపులోనే ఉండిపోయిన లంక గ్రామాల ప్రజలకు మాత్రం చేపడుతున్న సహాయ చర్యల్లో జరుగుతున్న జాప్యం, వివక్షపై మంత్రులు, అధికార యంత్రాంగం దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది.

> మానవుని పుట్టుక ఎంత ఐశ్వర్యంగా ఉన్నతంగా ఉన్నా గిట్టుక మాత్రం ఒకేలా ఉంటుంది. మరణం తరువాత మట్టి బుడిదగా మాత్రమే మిగిలిపోతాం. ఇటువంటి మానవ జీవన విధానంలో వివక్ష తారతమ్యాలతో పరిపూర్ణమైన మానవ జీవితానికి సార్థకత లేకుండా పోతుంది. వివక్ష తారతమ్యాలతో వరద ముంపునకు గురైన ప్రజలకు వేరువేరుగా సహాయ చర్యలు అందించటం చింతించాల్సిన పరిస్థితి.

నేడు సీఎం చంద్రబాబు బాపట్ల పర్యటన



విశాలాంధ్ర – బాపట్ల : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లాలో గురువారం వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో పర్యటించనున్నారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్ గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వేమూరులో హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లును అధికారులు పరిశీలించారు. బుధవారం సీఎం రావాల్సి ఉండగా పర్యటన వాయిదా పడింది.

నేడు వరద ముంపు గ్రామాల్లో సీపీఐ బృందం పర్యటన

- వార్త 2 లో

పొంచివున్న మరో ప్రమాదం



విశాలాంధ్ర బ్యూరో – ఒంగోలు : ఈ నెల 6వ తేదీన బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడనుందని దీని ప్రభావంతో ప్రకాశం జిల్లాలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఇప్పటికే వాతావరణశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గత రెండు రోజుల నుంచి వాతావరణం కూడా మరలా చల్లబడింది. బుధవారం పలుచోట్ల ఓ మోస్తరు జల్లులు పడ్డాయి రానున్న రెండు రోజుల్లో జిల్లాకు ఓ మోస్తరు నుంచి భారీగా వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం కూడా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

వరద బాధితులను ఆదుకుంటాం

వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. వరద ఉధ్రుతికి దెబ్బతిన్న కొల్లూరు మండలంలోని పెసర్లంక గ్రామంలో కలెక్టర్ బుధవారం పర్యటించారు. అరవింద వారధి వద్ద వరద తీవ్రతను పరిశీలించారు.

– విశాలాంధ్ర, బాపట్ల

2 లో

వరద బాధితులకు అండగా..

మేము సైతం

- ప్రత్యేక వాహనాల్లో భోజనాలు తరలింపు
- సహాయ కార్యక్రమాల్లో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు
- మాగుంట రూ.10 లక్షల విరాళం
- సరస్వతి విద్యాసంస్థల అధినేత రూ.7 లక్షలు
- దాతృత్వం చాటుకుంటున్న క్విస్, పేస్, శ్రీప్రతిభ పలు విద్యాసంస్థలు
- సీఎం సహాయ నిధికి పలువురు వితరణ

ఎంపీ మాగుంట తరపున రూ.10 లక్షల విరాళాన్ని జిల్లా కలెక్టర్‌కు అందిస్తున్న టీడీపీ నేతలు

విశాలాంధ్ర బ్యూరో–ఒంగోలు : వాయుగుండం ప్రభావంతో అతలాకుతలం అయిన విజయవాడ నగరవాసులను ఆదుకునేందుకు మేముసైతం అంటూ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పలు విద్యాసంస్థలు, అధికారులు దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. గత రెండు రోజుల నుంచి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో పాటు జిల్లా కలెక్టర్ అన్సారియా ఆధ్వర్యంలో రెండు లక్షలకు పైగా ఆహార ప్యాకెట్లను ప్రత్యేక వాహనాల్లో బాధితులకు చేరవేశారు. బుధవారం కూడా పలు విద్యాసంస్థల ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లను విజయవాడలోని బాధితులకు అందజేశారు. అదే విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధిక్రింద ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి పది లక్షలు విరాళం ప్రకటించారు. వారి ప్రతినిధులు బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అన్సారియాను కలిసి చెక్కను అందజేశారు. అంతకు ముందు సరస్వతి విద్యాసంస్థల అధినేత ఏడు లక్షల రూపాయలను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి అందజేశారు. గత మూడు రోజుల నుంచి వరదలో చిక్కుకొని విలవిలలాడుతున్న వరద బాధితులకు మేముసైతం అంటూ జిల్లాకు చెందిన పలు విద్యాసంస్థలు కూడా ముందుకొచ్చాయి. బుధవారం క్విజ్ ఇంజనీరింగ్ కళాశాల, పేస్ ఇంజనీరింగ్ కళాశాల, శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేతలు వేలాదిమందికి భోజనాలు, ఆహార ప్యాకెట్లు, మంచినీటి బాటిల్స్‌ను విజయవాడకు పంపించారు. విజయవాడలో నీటమునిగిన పలు ప్రాంతాల్లో జిల్లాకు చెందిన మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి గొట్టిపాటి రవికుమార్‌లు సహాయ చర్యల్లో నిమగ్నమయ్యారు.

2 లో

నేడు వరద ముంపు గ్రామాల్లో సీపీఐ బృందం పర్యటన

జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లాలో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో సీపీఐ బృందం గురువారం పర్యటించనున్నారని జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. జిల్లాలోని కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాల్లో వరద ముంపులో ఉన్న లంక గ్రామాల్లో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పలువురు రానున్నారని ఆయన తెలిపారు. వరద ముంపు గ్రామాల్లో పర్యటించి పరిస్థితులను తెలుసుకుంటారని ఉదయం 11 గంటలకు సీపీఐ బృందం రానున్నారని వేమూరు, రేపల్లె పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని తన్నీరు సింగరకొండ చెప్పారు.

విద్యార్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు

ఫలించిన టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి కృషి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల బస్సు సౌకర్యార్థం బస్సు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని మక్కినేనివారిపాలెం మారెళ్ల గ్రామస్తులు దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆమె స్పందించి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో అద్దంకి డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించారు. దీంతో మారెళ్ల నుంచి మక్కినేనివారిపాలెంకు స్టూడెంట్స్‌కు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. దీంతో ఏళ్ల తరబడి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను శాశ్విత పరిష్కారం దొరికింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యంకు కృషి చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి దర్శి టీడీపీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లకు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

- ఎస్సై రవీంద్రారెడ్డి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలకి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ఎటువంటి రాగ ద్వేషాలకు తావివ్వకుండా, సంతోషకరమై న వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆయన సూచించారు.

రసం పీల్చు పురుగుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు సాగు చేసిన పత్తి, కంది పంటలలో రసం పీల్చు పురుగు ఆశించే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారుక్ అన్నారు. మండలంలోని శంకరాపురం, నూజిల్లపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పత్తి, కంది పంట 40 నుండి 45 రోజుల వయసులో ఉందని, రసం పీల్చు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున దాని నివారణకు వేప నూనె1500 పిపిఎం ఎకరాకు ఒక లీటరు పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా గులాబీ రంగు పురుగుల ఉధృతుని గమనించుటకు ఒక ఎకరానికి 10 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆనంద్ కుమార్, వై వి కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా..మేము సైతం

క్విజ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో
ఆహార ప్యాకెట్లను విజయవాడకు తరలిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర బ్యూరో - ఒంగోలు : బాధితులకు అండగా జిల్లా నుంచి దాతలు ముందుకు వస్తున్నారు. జిల్లా కలెక్టర్‌ను పలువురు కలిసి వరదబాధితులకు వివిధ రూపాల్లో భోజనసదుపాయాలు పంపిస్తూ అండగా నిలుస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి పది లక్షలు విరాళం ప్రకటించారు. అంతకు ముందు సరస్వతి విద్యాసంస్థల అధినేత ఏడు లక్షల రూపాయలను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి అందజేశారు. బుధవారం ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ ఉద్యోగులు సైతం కోటి 20 లక్షల రూపాయలు ఒకరోజు వేతనాన్ని కూడా సీఎం సహాయ నిధికి అందజేశారు. మరోపక్క జిల్లాలో వరద ప్రభావంతో నీటమునిగి దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారులు పరిశీలించి జరిగిన నష్టాన్ని ఎన్యుమరేషన్ చేస్తున్నారు. ఈ నెల 6వ తేది మరోవాయుగుండం ఏర్పడనున్నట్లు దీని ప్రభావం ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాలకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఒంగోలులో కార్పొరేషన్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పోతురాజు కాలువ వలన పలు కాలనీలు నీట మునుగుతున్న నేపథ్యంలో అవకాశం ఉన్నంత వరకు పోతురాజు కాలువ పూడికతీత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో నివసించే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విజయవాడలో వరదలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో తుఫాను ప్రభావాల వలన ప్రకాశం జిల్లాలో ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇప్పటికే విజయవాడ వరదబాధితులకు ప్రకాశం జిల్లా నుంచి రాజకీయ నాయకులు, ఉద్యోగస్తులు, పలు స్వచ్ఛంద సేవాసంస్థలు ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి వరుసగా ఆహార ప్యాకెట్లను, వాటర్‌బాటిళ్లను సరఫరా చేస్తున్నారు. జిల్లాకు చెందిన మంత్రులు కూడా విజయవాడలో ఉండి వరదబాధితులకు అండగా నిలుస్తూ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు.

నీట మునిగి సర్వం కోల్పోయిన బాధితులను ఓదారుస్తున్నారు. పునరావాస కేంద్రాలను సందర్శించి వారికి కావాల్సిన ఏర్పాట్లను సమకూరుస్తున్నారు. గత 20 ఏళ్లుగా ఎన్నడూ లేని విధంగా విజయవాడను వరదలు ముంచెత్తడంతో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. వారికి మేమున్నామంటూ ప్రకాశం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, విద్యాసంస్థల నేతలు, ఉద్యోగస్తులు సైతం ముందుకు వచ్చి వారివారి స్థాయిలో నగదు రూపంతో పాటు ఆహార ప్యాకెట్లను సరఫరా చేస్తూ దాతృత్వంతో చాటుకుంటున్నారు.

వరద బాధితులను ఆదుకుంటాం

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.వరద ఉధృతికి దెబ్బతిన్న కొల్లూరు మండలంలోని పెసర్లంక గ్రామంలో కలెక్టర్ బుధవారం పర్యటించారు. అరవింద వారధి వద్దకు చేరుకున్నారు. కృష్ణా నది వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరిబాబు కలిసి పరిశీలించారు. వారధి వద్ద మూడు రోజుల క్రితం నది కట్టకు పడిన గండిని పరిశీలించారు. పెసర్లంక గ్రామం ప్రధాన రహదారి దెబ్బ తినడంతో మరమ్మత్తు పనులను పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. లంక గ్రామంలోని ఇళ్లలోకి వెళ్లి వరద తాకిడికి దెబ్బతిన్న వస్తువులను పరిశీలించారు. కొన్ని గృహాలు ధ్వంసం కాగా, మరికొన్ని గృహాలు దెబ్బతినడంతో గ్రామ ప్రజలతో మాట్లాడారు. భోజనం, ఆహార పదార్థాల పంపిణీ సక్రమంగా అందుతుందా లేదా అంటూ కలెక్టర్ ఆరా తీశారు. వైద్య శిబిరాలలో సిద్ధంగా ఉంచిన ఔషధాలను పరిశీలించారు. లంక గ్రామాలలోని ప్రజలకు తక్షణమే సహాయక చర్యలు అందించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆహార పదార్థాలు ప్రతి ఒకరికి అందేలా చూడాలన్నారు. ఆయా శాఖల వారీగా కేటాయించిన విధులను అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రజలకు వ్యాధులు సోకకుండా వైద్య శిబిరాలు సమర్థంగా నిర్వహించాలన్నారు. లంక గ్రామాలలో వైద్య సిబ్బంది సర్వే నిర్వహించి వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరి బాబు చెప్పారు. పెసర్లంక గ్రామంలో వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. చెత్త తొలగింపు ప్రక్రియను పరిశీలించి, అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తదితరులు ఉన్నారు.

పాఠశాలకు ఇన్వర్టర్ బహూకరణ

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని కేజీబీవీ పాఠశాలకు సెంట్రల్ ఆంధ్ర కమిటీ మెంబర్ మాదాపు రమేష్ రూ 41 వేల విలువ గల ఇన్వర్టర్ ను బహూకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు ఇన్వర్టర్ ను బహూకరించటం జరిగిందని తెలిపారు. మాదాపు రమేష్‌ను ఎంపీడీవో కే శ్రీనివాసులరెడ్డి మండల విద్యాశాఖ అధికారులు ఆర్ శ్రీనివాసులు కేజీబీవీ ప్రిన్సిపాల్ బి సుజాత ఈఓఆర్డి నాగమల్లేశ్వరి తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి దాతలు చేయూతనందించడం అభినందనీయమని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వేమూరి రామయ్య సత్యం రెడ్డి జోసెఫ్ ఫ్ వీరయ్య చిన్న బ్రహ్మయ్య మహేంద్ర పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని సంజీవరాయునిపేట గ్రామంలో గిద్దలూరు మండల జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ కుమార్తెలు యశస్విని మరియు మనస్వినిల పుట్టినరోజు వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మరియు ఆదర్శ విద్యా సంస్థల అధినేత బుడతా తిమ్మయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్ రెడ్డి, అర్ధవీడు జడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, సర్పంచులు, మాజీ సర్పంచులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపిన భారాలను తగ్గించాలి

విశాలాంధ్ర-టంగుటూరు : భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్త ప్రజా ఆందోళన కార్యక్రమంలో భాగంగా బుధవారం కొండేపి టంగుటూరు సింగరాయకొండ జరుగుమల్లి మండలాలలోని అనేక గ్రామాలలో సిపిఐ నాయకులు ప్రజలను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, వీటికి తోడు పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రెండింతలు పెంచిందని ఇవి సామాన్య, మధ్య తరగతి ప్రజానీకానికి బతుకు భారంగా మారిందని అన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం పంపిణీతో సరి పెట్టుతున్నాయని అన్నారు. అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని సుప్రీం కోర్టు నిబంధనలు ఉన్న అమలు చేయటం లేదని అన్నారు. దేశంలో కొత్త రేషన్ కార్డులు కోసం 13 కోట్లకు పైగా ప్రజలు దరఖాస్తు చేసుకొని ఉన్నారని అన్నారు. ప్రపంచ ఆహార సూచికలో భారతదేశం 129 వ స్థానంలో ఉండటం సిగ్గుచేటని అన్నారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టబద్ధత కల్పించాలని, విత్తన చట్టం తేవాలని, ఎరువులు సబ్సిడీదారులపై అందించాలని, స్మార్ట్ మీటర్ల నెత్తివేయాలని కోరారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి గద్దల బాలకోటయ్య మాట్లాడుతూ మన రాష్ట్రంలో కొత్తగా అర్హులైన సామాజిక పెన్షన్ల కోసం సంవత్సర కాలం పైగా ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. అలాంటి వారి నుంచి నిజమైన లబ్ధిదారులకు వారికి హక్కులు కల్పించాలని కోరారు. ఈనెల ఆరవ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి సమస్యలతో కూడినటువంటి అర్జీలను జిల్లా కలెక్టర్ గారికి అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాని అనంతర కార్యక్రమాల్ని జయప్రదం చేయాలని వీరారెడ్డి, బాలకోటయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శులు లక్ష్మీ, ప్రభాకర్, బాలాజీ, నాయకులు స్వాములు, అంకయ్య, అంజయ్య, సాయి, ప్రసాదు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సాగు పద్ధతులపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం పోతకమూరు రైతు సేవ కేంద్రం, చెరువు కొమ్ము పాలెం గ్రామంల్లో మండల వ్యవసాయ అధికారి వి బాలకృష్ణసాగుపై మేలైన్ పద్ధతులపై అవగాహన కల్పించారు. వరి పొలంలో విచక్షణ రహితంగా పురుగు మందులు, ఎరువులు ఎక్కువ మోతాదులో వాడకూడదని తగినంత మోతాదులో వాడాలని చెప్పడం రైతులకు వివరించారు. పొలం బడి కార్యక్రమంలో రైతుల సందేహాలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగినది. అలాగే ఈ - పంట యొక్క ప్రాధాన్యతను గురించి రైతులకు తెలియజేశారు. ఎవరైతే రైతులు కౌలు భూములు సాగు చేస్తున్నారో వాళ్ళందరూ తప్పనిసరిగా పంట సాగుదారు హక్కు పత్రమును (కౌలు కార్డు) పొంది ఈ పంట నమోదును చేయించుకోవలెను. భూ యజమానులు కౌలు రైతులకు పంట సాగు దారు హక్కు పత్రమునకు సహకరించి సరైన పత్రాలు కౌలు రైతులకు అందజేయవలెను అని భూ యజమానులను కోరడమైనది. ఈ సందర్శనలో విఎఏ దేవ శంకరమ్మ మరియు రైతులు పాల్గొన్నారు.

వరద బాధితులకు పూర్తి సహకారం

ఎమ్మెల్యే మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : సేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చానని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో విజయవాడలో ప్రకృతి విపత్తు వలన బాదితులైన ప్రజలకు తన వంతు సేవ కార్యక్రమాలు చేపడుతున్నానని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.బుధవారం చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాల కొండయ్య మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు తలెత్తినప్పుడు ప్రజలకు అండగా నిలిచి కాపాడు కోవలసిన బాధ్యత తమపై ఉందన్నారు.అనుకోని ప్రకృతి విపత్తుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కొందరు మాత్రం ప్రజలకు సేవ చేయడం మానేసి ప్రభుత్వం చేస్తున్న మంచి పై దుష్ప్రచారాలు చేస్తున్నారని రాజకీయాలకు ఇది సమయం కాదని ప్రతిపక్షాలను ఉద్దేశించి అన్నారు. వరద బాధితుల కష్టాలు చూసి అధైర్య పడవద్దు అండగా ప్రభుత్వం వుంటుందని ప్రజలకు అండగా నిలిచి కష్టాలు తిరుస్తామని బాధితులకు ఓదార్పు అందజేశారు. అనంతరం విజయవాడ వరద ముప్పు ప్రాంతాలలో ప్రజలను పర్యేక్షించి ఆహార పొట్లాలు,వాటర్ బాటిల్స్,పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమ రహదారి తొలగింపు

విశాలాంధ్ర-పామూరు : శ్రీ వేంమాతన వేణుగోపాల స్వామి దేవస్థానములకు చెందిన అర్చకుల మాన్యములో అక్రమంగా ఏర్పాటు చేసిన రహదారిని దేవాదాయ శాఖ అధికారులు బుధవారం తొలగించారు. దేవస్థానం ఈవో గిరి రాజా నరసింహ బాబు మాట్లాడుతూ సర్వేనెంబర్ 176/2లో 13.86 అర్చకులు మాన్యం కలదు అన్నారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ బొంతు నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు అర్చకుల మాన్యములో ఆక్రమణదారులు ఏర్పాటు చేసిన రహదారిని తొలగించడం జరిగిందన్నారు. దేవుని భూమిలో క్రయవిక్రయాలు చట్టరీత్యా నేరమని ఆక్రమణలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అర్చకులు సత్యనారాయణ, చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ కావిటి సుబ్బయ్య,, సిద్ధవటం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా కోటపాటి శ్రీనివాసులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా పెద్ద దోర్నాల ఎం పీ పీ యస్.జీ, సీ దోర్నాల పాఠశాల యందు పనిచేస్తున్న కోటపాటి శ్రీనివాసులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనట్లు దోర్నాల ఎంఈఓ మస్తాన్ నాయక్ తెలిపారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఒంగోలులో జరిగే ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమంలో భాగంగా నేడు ఉత్తమ అవార్డు అందు కోనున్న శ్రీనివాసులు మండల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. శ్రీనివాసులు 2003 డిఎస్సి ఎంపికై 2005లో ఎంపీ యు పి పాఠశాల చిన్న దోర్నాల యందు ఉపాధ్యాయునిగా పనిచేశారు. అనంతరం కాటకానీ పల్లె పాఠశాల యందు పనిచేశారు. అతను పని చేసిన ప్రతి పాఠశాల యందు అటు పాఠశాల అభివృద్ధికి, మరియు విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసినందు వల్లే అతనికి ఈ అవార్డులు రావడం అభినందనీయమని తోటీ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం దోర్నాల ఎంపీపి ఎస్ జి సి పాఠశాల యందు పనిచేస్తున్నారు. నేడు జిల్లాలో జరగబోయే ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉత్త ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం ఎంతో అభినందనీయమని తన తోటి ఉపాధ్యాయులు తెలియజేశారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

విశాలాంధ్ర-పామూరు : స్థానిక అంకాలమ్మ వీధిలో విద్యుత్ స్తంభాలు అవసరం ఉందని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి పట్టణ రెండవ ఎంపిటిసి ఆకుపాటి వెంకటేష్ తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి విద్యుత్ అధికారులు తో సంప్రదించారు. బుధవారం అంకాలమ్మ వీధిలో అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఆకుపాటి వెంకటేష్ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ జిలాని, లైనమెన్ కాలేశా, మీరు కట్టు రసూల్, కాంట్రాక్టర్ ఒంగోలు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సహాయం చేయండి

దర్శి తహసీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-దర్శి : విజయవాడ ముంపు ప్రాంతంలో వరద బాధితులకు ప్రతి ఒక్కరు సహాయం చేయాలని దర్శి తాసిల్దార్ ఎం శ్రావణ్ కుమార్ అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో సహాయనిది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శి మండల వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది ప్రతి ఒక్కరూ ఒకరోజు జీతాన్ని వరద బాధితుల సహాయార్థం అందజేశారు. అనంతరం అనంతరం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు ప్రతి ఒక్కరు సహాయం చేయాలని వరద తాకిడికి వారు తీవ్ర భయాందోళనతో బిక్కు బిక్కుమంటూ అన్న పానీయాలు లేకుండా అలమటిస్తున్నారని సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. నగర పంచాయతీ చైర్మన్ మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నప్పటికీ మానవతా దృక్పథంతో మనమందరం వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వ రరావు మాట్లాడుతూ దర్శిని ఏర్పాటుచేది నుండి వాటర్ ట్యాంకులను పంపించడం జరిగిందని చెప్పారు. సిబ్బంది మున్సిపల్ సిబ్బంది నలుగురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వరద బాధితులకు జర్నలిస్టు సహాయం

విజయవాడ వద్ద బాధితులకు దర్శి జర్నలిస్టులు మానవత్వం చాటుకున్నారు సీనియర్ జర్నలిస్టు వెంకటేశ్వర్లు, మధు నుంచి శ్రీని వాసరావులు రెవెన్యూ సిబ్బందితో కలిసి నగదును విరాళంగా అందజేశారు.

విజయవాడ బాధితులకు ఆహారం, తాగునీరు సరఫరా

విశాలాంధ్ర-ముండ్లమూరు : వరదలతో ముంచెత్తిన విజయవాడ వరద బాధితులకు సహాయార్థం తమ వంతు బాధ్యతగా దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో మండలంలోని మారెళ్ళ గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు మట్టా సుబ్బారెడ్డి సహాయ సహకారాలతో ఆహారం, తాగునీరు ప్యాకెట్లను విజయవాడకు సరఫరా చేశారు. గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులుమట్టా సుబ్బారెడ్డి, చేకూరి హనుమంతరావు, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకుడు గార్లపాటి కృష్ణ, చాత్తాద శ్రీ వైష్ణవ సాధికార కమిటీ స్టేట్ మెంబర్ టి.లక్ష్మీనారాయణ బాబు, టిడిపి రజక సాధికార కమిటీ దర్శి నియోజకవర్గ కన్వీనర్ పూరిమిట్ల యల్లయ్య, గార్లపాటి సుబ్బారావు, గార్లపాటి సత్యనారాయణ, మీరావలి, రామాంజి, రఫీ, శ్రీను, కొట్టి, సురేష్ లా సహాయ సహకారాలతో ఆహారం, తాగునీరు సరఫరా చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారిని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, దర్శిటిడిపి నాయకులు కడియాల లలిత్ సాగర్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

శాంతి పూజల్లో 'బూచేపల్లి'

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పులిపాడు గ్రామంలోని శివాలయంలో వైసిపి నాయకుడు ఎదురు మని కుమారుని శాంతి పూజ కార్యక్రమాల్లో దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. శివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

ఎస్ఐ చొరవతో గుంతలకు మరమ్మతులు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు-కంభం కడప జాతీయ రహదారిపై అక్కడక్కడ లోతైన గుంతలు ఉండటంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న అందున స్థానిక ఎస్సై మధుసూదన్ రావు స్పందించి జాతీయ రహదారిపై నున్న గుంతలను కూర్చి మనమ్మత్తులు చేపించారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగుతుండగా గుంతలు గూర్చి మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టేందుకు పలువురు ఎస్సై మధుసూదన్ రావును అభినందించారు. ఎస్సైతో పాటు ఏఎస్ఐ పవన్ కుమార్ వెంకటేశ్వర్లు తాపిరెడ్డి పల్లె విద్యార్థులు పాల్గొన్నారు.

జేసీ సూచనలతో పులిహోర ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లెళ్ళమూడి విశ్వజనని పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద ముంపు బాధితులకు కొల్లూరు మండలంలోని వరద బాధితులకు 5వేల పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌ని కలిసి వారి సూచనల మేరకు పెసర్లంక,గాజుల్లంక, పెదలంక, చింతల్లంక, శుద్దలంక, చిరువోల్లంక గ్రామాలలో పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వజనని పరిషత్ సంస్థ సభ్యులు, మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పశు, జీవాలకు నష్టం జరగకుండా
అధికారులు చర్యలు తీసుకోవాలి
జిల్లా కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : పశు,జీవాలకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల దాణా,ఔషధాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వెంకటమురళి,బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్,వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కలిసి బుధవారం ప్రారంభించారు. వాహనాలను జెండా ఊపి లంక గ్రామాలకు పంపారు. పశువులకు టీకాలు వేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు వేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వరద విపత్తుతో నీట మునిగిన లంక గ్రామాల పశువులకు దాణా లేకుండా పోయిందన్నారు.జల దిగ్బంధంతో చిక్కుకున్న పశువులను కాపాడుకోవడానికి పశు పోషకులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ఈ నేపథ్యంలో రూ.15 లక్షల విలువైన 95 మెట్రిక్ టన్నుల సంపూర్ణ మిశ్రమ దాణా పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే పశువుల అత్యవసర ఔషధాల కొరకు రూ.రెండు లక్షల విలువైన ఔషధాలు లంక గ్రామాలలోకి పంపుతున్నామన్నారు. మొబైల్ పశు వైద్యశాలను లంక గ్రామాలలో పశువులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. పశుపోషకులందరికీ సకాలంలో పశువుల దాణా అందేలా అధికారులు పర్యవేక్షించాలని బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు,పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ హనుమంతరావు,పశువైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరదముంపులో రొయ్యల చెరువులు
మంత్రులు పరిశీలన

విశాలాంధ్ర - రేపల్లె : జిల్లాలోని రేపల్లె మండలం ముంపు గ్రామాల్లో బుధవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌లు పర్యటించారు. మండలంలోని మైనేనివారిపాలెం,మోర్ తోట,చాట్రగడ్డ గ్రామాల్లో ఉన్న రొయ్యల చెరువులను ఇరువురు మంత్రులు పరిశీలించారు.వరదలకు రొయ్యల చెరువులు ఎలా దెబ్బతిన్నాయో స్థానికంగా ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు.బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు. జిల్లాలో వరదలకు దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. తద్వారా నష్టపోయిన అన్నదాతలకు పంట నష్టం సాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'హలో మాల చలో ఒంగోలు' కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-టంగుటూరు : ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పును పున పరిశీలించి రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 22వ తేదీ ఒంగోలులో జరుగు హలో మాల చలో ఒంగోలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చప్పిడి వెంగళరావు పిలుపునిచ్చారు. స్థానిక టంగుటూరులోని మాల ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుల్లుబిల్లి అశోక్ అధ్యక్షతన హలోమాల చలో ఒంగోలు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఒంగోలులో జరిగే సభ కరపత్రాలలో బోధిసత్వ ధర్మ రాష్ట్ర ప్రచారకులు పుల్లయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను ఎస్సీ ఎస్టీలు ఉమ్మడిగా మనువాదుల కుట్రలను తిప్పి కొట్టి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అందుకోసం ప్రజాస్వామిక వాదులు అభ్యుదయవాదులు సంఘటితం కావలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తుర్తి రాజు తుల్లిబిల్లి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

వైద్య, ఆరోగ్య హక్కు పక్షోత్సవాలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఎంపీజే ఏపి రాష్ట్ర శాఖ సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు వైద్య, ఆరోగ్య హక్కు పక్షోత్సవంలో భాగంగా ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణ యంపీజే శాఖ ఆధ్వర్యంలో పట్టణం లోని మూడు అర్బన్ హెల్త్ సెంటర్లను, జిల్లా హాస్పిటల్‌లను బుధవారం యంపీజే సందర్శించింది. అక్కడ జరుగుతున్న వైద్య సేవలను క్షేత్ర స్థాయిలో రోగులతో మాట్లాడి తెలుసు కోవడం జరిగింది. అర్బన్ హెల్త్ సెంటర్లలో రోజుకి యావరేజ్‌గా 60 ఓపిలు, ల్యాబ్, ఒక డ్యూటీ డాక్టర్, నలుగురు స్టాఫ్‌తో నడుస్తుండగా, జిల్లా హాస్పిటల్‌లో రోజుకి 550 మంది ఓపికతో, 14 రకాల డిపార్ట్మెంట్ లకు సంబంధించి 79 జనరల్ డాక్టర్లు, ఇంకా ఏపివివిఐ-20, సియంఒ-5

డాక్టర్లు సేవలను అందిస్తున్నారు. 64 స్టాఫ్ నర్సులు, 17 మంది సెక్యూరిటీ, 34 శానిటేషన్ సిబ్బందితో నడుస్తున్నాయి. ఈ హాస్పిటల్‌లో ఇస్తున్న సదుపాయాలతో రోగులు సంతృప్తి వ్యక్తం చేశారని, జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ పి.సావిత్రి, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస రావులు హాస్పిటల్ మెయింటెనెన్స్ పరంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని రోగుల ద్వారా యంపీజే బృందం తెలుసుకుంది. అయితే దయాలసిస్ సెంటర్ ఉన్న కిడ్నీ డాక్టర్ లేకపోవడం, గుండె జబ్బుల డాక్టర్ లేక పోవడంతో రోగులు దూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుంది. యంపీజే రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో మెడికల్ కాలేజీ అవశ్యకత ఉందని, గత ప్రభుత్వం ఒంగోలు రోడ్‌లో మెడికల్ కాలేజీ ప్రారంభించి సగం పూర్తి చేసిందన్నారు. ఒక వేళ కాలేజీ రద్దు పరిస్తే చాలా మంది డాక్టర్లు వెళ్లి పోవలసి వస్తుందని, కాబట్టి ఈ ప్రాంతానికి చెందిన ప్రజలు వైద్య సేవలు పొందటం కష్టతర మని, అవసరమైతే మెడికల్ కాలేజీ కోసం కలిసి వచ్చే పార్టీలు, సంఘాలతో ఉద్యమిస్తామని చెప్పారు. యంపీజే మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అబ్దుల్ రసూల్, పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి, ప్రధాన కార్యదర్శి పి.హబీబుల్లా ఖాన్, ఉపాధ్యక్షులు సయ్యద్ మస్తాన్ వలి, ఖాజా, కోశాధికారి జవాద్ అహ్మద్ పాల్గొన్నారు.

నిత్యవసర వస్తువులు, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలి

అందె నాసరయ్య

విశాలాంధ్ర-మార్కాపురం : దేశంలో రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువులు, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలని అలాగే పెరిగిపోతున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ సీపీఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు స్థానికశాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తానని, యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతానని పదేపదే చెప్పిన మోడి అధికారం అనంతరం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. గత 70 సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని విధంగా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, దీంతో సామాన్య ప్రజలు అటుంచి మధ్య తరగతి వర్గాల ప్రజలు సైతం కొనుగోలు చేయలేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో లక్షలాది చిన తరహా పరిశ్రమలు సంక్షోభంలోకి కూరుకు పోయాయని ఫలితంగా మూతపడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ సంస్థలను నష్టాలబాట చూపుతూ కారుచౌకగా అంబాని, ఆదానిలకు మోడి ప్రభుత్వం అప్పచెబుతుందని తీవ్రంగా విమర్శించారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని, లేనిచో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య హెచ్చరించారు. అనంతరం పై సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ షహనాద్ వెంకట త్రివినాధ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిం, సీపీఐ మాజీ పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, సహాయ కార్యదర్శి డి అల్లూరయ్య, పార్టీ నాయకులు దుప్పట్ల కాశయ్య, బొద్దకూరపాటి గోపి పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాలు సేకరణ

విశాలాంధ్ర-వెలిగండ్ల : నాలుగు రోజులుగా కురిసినవర్షాలకి విజయవాడ పట్టణ మరియు వివిధ ప్రాంతాలలో తుఫాను కారణంగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, సంభవించిందని, వర్ష ప్రభావం వల్ల కోలుకోలేని దెబ్బ తగిలిందని అటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగిన బాధితులకి బుధవారం వెలిగండ్ల మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో వరద బాధితులకు విరాళాలు పురవీధులలో అనేక షాపులు, వ్యక్తుల వద్ద విరాళాలు 4055 రూపాయలు సేకరించటం జరిగినది. విరాళాలు అందించిన వెలిగండ్ల షాపుల యజమానులకు వ్యక్తులకి వారి రుణ సహాయము ఎంతో సహకారం ఇస్తుందని, వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు మండల సిఐటియు కార్యదర్శి రాయల మాలకొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పగడాల చక్రిరావు, పత్తిపాటి యానాదిరావు, ఆయనకోట రంగస్వామి, కారంపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పొదిలి కమిషనర్‌గా పి.శ్రీనివాసులు

విశాలాంధ్ర-పొదిలి : పొదిలి పట్టణ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా పూసలపాటి శ్రీనివాసులు బుధవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఈయన పల్నాడు జిల్లా నరసరావుపేట మున్సిపల్ ఆఫీసు లో విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై పొదిలి మున్సిపల్ కమిషనర్ గా ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు జిల్లా బుచ్చి మున్సిపాలిటీ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ శ్రీనివాసులని నాయకులు అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

సర్పంచ్‌లకు తెలియకుండా పనులు చేస్తే సహించం

ఎంపీడీవో రాజ్ కుమార్‌కి వినతి

విశాలాంధ్ర-పెద్దారవీడు : సర్పంచుల విధుల వల్ల ఏమైనా ఇబ్బందులు కలిగిస్తే సహించమని ఎంపీడీవోకు మండలంలోని వైసీపీ సర్పంచులు విన్నవించుకున్నారు. పెద్దారవీడు మండలంలోని 16మంది వైసీపీ సర్పంచులు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్‌కు తీర్మానాలు లేకుండా ఎటువంటి పనులు గాని అభివృద్ధి కార్యక్రమాలు కానీ చేయకూడదని సర్పంచులు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 15వ ఆర్థిక సంఘ నిధులను నిలిపి వేసేందుకు వైపాలెం ఇంచార్జి ఎరిక్షణ బాబు గ్రామస్థాయిలో ఉన్నటువంటి టిడిపి ప్రజాప్రతినిధులు తమ బిల్లులను నిలిపివేయాలని అధికారులకు తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చి బిల్లులు చేయకుండా అడ్డుపడుతున్నారని.దీనిపైన ఎంపీడీఓ కు ఫిర్యాదు చేశారు. సర్పంచుల తీర్మానం లేకుండా ఎక్కడైనా బిల్లులు జరిగితే సర్పంచులు కోరుకునే సమస్య లేదని.బిల్లులు ఏమైనా చేస్తే అధికారులు కూడా తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటారని ఎంపీడీవోకు తెలియజేశారు. సర్పంచులకు రావాల్సిన నిధులు అయితేనేమి పనులైతే ఏమి. గ్రామానికి ఏవైనా అవసరమైనప్పుడు. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు చేసినప్పటికీ. వారి పైన చర్యలు తీసుకోమని ఎక్కడిదాకా అయినా వెళ్లడానికి సర్పంచులు సిద్ధంగా ఉన్నామన్నారు. అర్హులైన ఏవైనా ఉంటే టిడిపి వాళ్లను చేసుకోమనండి కానీ మా జోలికి వస్తే మేము సహించమని ఎంపీడీవోకు తెలిపారు. వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు టిడిపి వాళ్లకు మేమేమైనా అడ్డు తగిలామని ఎంపీడీవోకు తెలిపారు. ఏదేమైనా ప్పటికీ. రావాల్సిన నిధులు అయితేమే చేయాల్సిన పనులైతేనే మేము తప్ప ఎవరైనా గ్రామంలో చేయకూడదని ఎంపీడీవో రాజకుమార్ కు తెలిపారు. సర్పంచులు అంగిరేకుల ఆదినారాయణ యాదవ్,పొందుకుల వెంకటరెడ్డి, ఎర్వ వెంకటేశ్వర్ల రెడ్డి, కొర్ర కీరానాయక్, దుగ్గెం దినేష్ గుద్దేపోగు రమేష్, తోకల ఆవుయ్య యాదవ్, బలుసు పాటి నాగరాజు, శివ కృష్ణారెడ్డి, మూలా రమణారెడ్డి, రామాంజనేయ రెడ్డి, బెజవాడ ఆదాం, గుంటూ చిరంజీవి పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని పెట్రోల్ డీజిల్ ధరలను అదుపులో పెట్టాలని సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఈనెల ఆరవ తేదీ కలెక్టరేట్ వద్ద జరుగుతున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ కనిగిరి మండల కార్యదర్శి జిపి రామారావు కోరారు. బుధవారం స్థానిక దర్శి చెంచయ్య భవన్‌లో ధర్నాకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవసారి అధికారాన్ని చేపట్టిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు సామాన్య ప్రజలు కొనే పరిస్థితి లేకుండా పోయిందని సంపన్నులకు పారిశ్రామికవేత్తలకు కొమ్ము కాస్తూ పేద మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్నారని అన్నారు. పెరుగుతున్నటువంటి పెట్రోల్ డీజిల్ ధరలను అదుపులో ఉంచాలని కోరారు పౌరసరఫర దుకాణాలను ప్రతిష్ట పరచాలని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చే ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పని కోరిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి కనీస వేతనము 600 రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా సంవత్సరానికి 200 దినాలు కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు గుజ్జులా బాలిరెడ్డి కార్మిక సంఘ నాయకులు షేక్ ఖాసిం వలి విద్యార్థి సంఘం నాయకులు పవన్ కళ్యాణ్ యువజన సంఘం నాయకులు పుట్టా సుబ్బారావు సిపిఐ నాయకులు కోటయ్య అంకమ్మ దుర్గాప్రసాద్ శివ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆహారం

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు తుఫాన్ వరద బాధితుల సహాయ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. బుధవారం జలదిగ్బంధంలో ఉన్న కాలనీవాసులకు చీరాల శాసనసభ్యులు మద్దినేని మాలకొండ యాదవ్‌తో కలిసి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ఆహార పొట్లాలు, మంచినీరు, నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నారు.

ఘనంగా పౌష్టికాహార వారోత్సవాలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని మాచవరం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నపిల్లల తల్లులతో సమావేశం నిర్వహించారు. తక్కువ ఖర్చుతో పోషకాలతో కూడిన ఆహారం ఎలా తీసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు టి.దుర్గాభవాని ఎస్. సునీత, వి. జీవనజ్యోతి పాల్గొన్నారు.

విజయవాడకు వెళ్ళిన మునిసిపల్ కమిషనర్

విశాలాంధ్ర-వినుకొండ: నూతనంగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వం హుటాహుటిన విజయవాడకు వెళ్ళాలని ప్రభుత్వం ఆదేశించింది. వినుకొండలో తుఫాను కారణంగా పలు ప్రాంతాలు పర్యటించి సహాయక చర్యలు చేపట్టి పట్టణ శివారు కాలనీలో పర్యటించి పేద కుటుంబాలకు భరోసా కల్పించి ఆదుకున్న సుభాష్ చంద్రబోస్ కు విజయవాడ వరద విపత్తుపై ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ సిబ్బందితో విజయవాడ వెళ్లి కృష్ణలంక తదితర ముంపుకు గురైన పలు ప్రాంతాలలో సహాయక చర్యలు చేపడుతున్న వినుకొండ మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌ను పలువురు అభినందించారు. వారు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తూ వినుకొండ బదిలీపై వచ్చారు. విజయవాడ మున్సిజీవీ, కార్పొరేషన్‌లో సుభాష్ చంద్రబోస్ విధులు నిర్వహించిన అనుభవం ఉన్న కారణంగా సుభాష్ చంద్రబోస్‌ను విజయవాడ వరద విపత్తుపై విజయవాడకు పిలిపించగా సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

పౌష్టికాహారం వారోత్సవాలు

విశాలాంధ్ర-వినుకొండ: పౌష్టికాహారం వారోత్సవాలు వినుకొండలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో ఎం అనురాధ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కొత్తపేట 1 సచివాలయం అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహార మహోత్సవాలు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈనెల 1 నుంచి 30 వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని అంగనవాడీ సెంటర్ నందు వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిఎం ఓ అనురాధ సూపర్‌వైజర్ కే శ్రీలత పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారంలోని పోషక విలువలు గురించి వివరించారు. సీడీ పీవో ఎం అనురాధ, సూపర్‌వైజర్ శ్రీలత, అంగన్వాడీ కార్యకర్తలు ఉమాశంకరి, అరుణ, బి. నిర్మలా, బి.జ్యోతి, నాగమణి, కే.సునీతలు పాల్గొన్నారు.

బాధితులకు విజ్ఞాన్స్ వర్సిటీ చేయూత

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీ విజయవాడలోని వరద బాధితులకు చేయూతగా ఆహారాన్ని అందించామని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనివర్సిటీ నుంచి వరుసగా రెండో రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన ఆరు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ తరుపున వరద బాధితుల కోసం 10 వేల కిచిడీ, పెరుగన్నం, వాటర్ ప్యాకెట్లను ప్రత్యేకంగా ప్యాకింగ్ చేయించి బాధితులకు అందించామన్నారు. ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

వరదలను రాజకీయాలకు వాడడం విడ్డూరం

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర-వినుకొండ: వరదలను కూడా రాజకీయాలకు వాడుకోవడం రాక్షసత్వానికి పరాకాష్ఠమని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వరదలు వంటి విపత్తుల్లో ప్రజలను సాధ్యమైనంత మేర ఆదుకోవాల్సింది పోయి వాటిని కూడా రాజకీయాలకు చెయ్యడం వైకాపా, జగన్‌రెడ్డి రాక్షసత్వానికి పరాకాష్ఠమని ఆయన ధ్వజమెత్తారు. పీకల్లోతు నీళ్లలో మునిగి ఉన్న ప్రజలకు ఈ సమయంలో కావాల్సింది ఆహారం, ఔషధాలు, తక్షణ సాయం అని మరిచిపోయి పనికి మాలిన మాటలు మాట్లాడితే ఎలా ప్రశ్నించారాయన. వారి అడ్డగోలు అబద్ధాలు, తప్పుడు ప్రచారాలను ప్రజలు చీకొట్టి తిరస్కరించినా ఇంకా అదే రీతిలో ప్రజల్ని మోసగించవచ్చని అనుకుంటే పొరపాటే అని చురకలు అట్టించారు. కష్టం వచ్చిన ఐదు రోజుల తర్వాత విధి లేని పరిస్థితుల్లో విమర్శలకు లండన్ పర్యటన రద్దు చేసుకున్నా మాజీ సీఎం జగన్ రెడ్డి బుద్ధి మాత్రం మారినట్లు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. గడిచిన అయిదేళ్ల అధికారం వెలగబెట్టిన జగన్ రెడ్డి బుడమేరు బాగు కోసం ఏం చేశారు? వాగులు, వంకల్లో పూడి కతీతలు, ఆక్రమణల తొలగింపులపై సరైన చర్యలు ఎందుకు తీసుకోలేదు? అని చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఇదే సమయంలో బాధితులకు సాయం అందలేదని జగన్ అనడం తప్పు, అన్నివిధాల ప్రభుత్వం ఆదుకుందని ప్రజలే చెబుతున్నా సిగ్గులేకపోతే ఎలా అని మండి పడ్డారు. జరుగుతున్న పరిణామాలు చూస్తే ప్రకాశం బ్యారేజీ గేట్ల విషయంలో కూడా వైకాపా కుట్రలు దాగి ఉన్నాయనే అనుమానాలు వస్తున్నాయన్నారు. ఒకవేళ అవే గనక నిజమైతే బాధ్యులైన వారిని ఆ దేవుడు కూడా కాపాడలేడని హెచ్చరించారు. 20ఏళ్ల క్రితం ఇదే బుడమేరు పొంగినప్పుడు కూడా విజయవాడ లో మోకాళ్లోతే నీరు వచ్చిందని... కానీ ఇప్పుడు నగరం మొత్తం మునిగిపోవడానికి వైకాపా నేతలు చేసిన ఆక్రమణలే కారణమనీ స్పష్టం చేశారు. అందుకే జగన్ లాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండడం ఆంధ్రప్రదేశ్ చేసుకున్న ఖర్మ అని ప్రతిఒక్కరు తిట్టుకుంటున్నారన్నారు. ఒకప్పుడు ఇదే జగన్ రెడ్డి ఇసుక మాఫియా కారణంగానే అన్నమయ్య ఆనకట్ట కొట్టుకుపోయింది.

45మంది ప్రాణాలు పోయాయి, వేలాదిమంది నష్ట పోయారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాబట్టి ఇకనైనా జగన్ రెడ్డి శవాలపై పేలాలు వేరుకునే చిల్లర మనస్తత్వాన్ని మార్చుకోవాలని, సాక్షి పత్రికలో, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు ఆపితే మేలని జీవి హితవు పలికారు.

బాధితులను ఆదుకునేందుకు సహకరించాలి: ఎమ్మెల్యే అహ్మద్ నసీర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గత నాలుగు రోజుల క్రితం ఎడతెరి లేకుండా కురిసిన వర్షాలకు విజయవాడలో పలు ప్రాంతాలు జలమయమై ఇళ్లలో నీరు చేరి వంట వండుకునే పరిస్థితి లేని బాధితులకు తమ వంతు సహాయం అందించేందుకు స్వచ్ఛందంగా ప్రతిఒక్కరూ ముందుకురావాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సౌజన్యంతో గుంటూరు ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో విజయవాడ వరద బాధితుల కోసం 14,500 లీటర్లు పాలు, 10 వేల భోజన ప్యాకెట్లు, 14 వేల వాటర్ బాటిళ్లు, 5 వేల బిస్కెట్ ప్యాకెట్లు, కొవ్వొత్తులు, దోమల అగర్బత్తులతో ఉన్న వాహనాలను ఎమ్మెల్యే నసీర్ పచ్చజెండా ఊపి తరలించారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ అధ్యక్షులు సిటీ బస్ బాబు, కార్పొరేటర్ పోతురాజు సమత, కొనకళ్ళ సత్యం, జుజ్జురి శేష ప్రభాకర్ రావు, రామకృష్ణ, నిరంజన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపు వీడేంత వరకు
సహాయ కార్యక్రమాలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వరద ముంపు పూర్తిగా కంట్రోల్‌లోకి వచ్చేవరకు సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటామని జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ తెలిపారు. జాతీయ టీడీపీ ఆదేశాల మేరకు విజయవాడ ముంపు బాధితుల సహాయ కార్యక్రమాల్లో గుంటూరు నుండి రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో 3000 ప్యాకెట్ల భోజనాలు, వాటర్ బాటిల్లు తరలించారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ గుంటూరు తెలుగు యువతను టీడీపీ ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లో, విజయవాడలోని 45,46,47 డివిజన్లలో సహాయ కార్యక్రమాల కోఆర్డినేటర్‌గా తమను నియమించారని తెలిపారు. వరద ముంపు బాధితుల చిట్టచివరి ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. యువత, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొంటున్నట్టు తెలిపారు.

పత్తి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

మేకపోతుల శ్రీనివాస రెడ్డి

విశాలాంధ్ర-మాచర్ల: ఇటీవల కురిసిన భారీ వర్షాల ధాటికి పంట నష్టం జరిగిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి వెంటనే ఆదుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా సీపీఐ రైతు సంఘం మాజీ అధ్యక్షులు మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నాలుగేళ్లుగా కాలం కలిసి రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కనీసం ఈ సంవత్సరమైనా పంటలు పండుతాయని ఆశించిన రైతాంగానికి అకాల వర్షం నష్టేట ముంచిందన్నారు. దీంతో వేలాది ఎకరాల పత్తిపైరు ఎర్రబడిందని, ఇక ముదురు పత్తి కైతే గూడ రాలిపోయి, కాయలు కుళ్ళిపోయినట్లు గుర్తించామన్నారు. వేలకు వేలు అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులతో పాటు ఆరుగాలం శ్రమించిన కష్టం కూడా వృధా అయిందన్నారు. జరిగిన నష్టాన్ని వ్యవసాయాధికారులచే సర్వే చేపించి, పెట్టుబడులకు నగదుతో పాటు, ఎరువులను కూడా ప్రభుత్వమే అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు, సిహెచ్ లింగారెడ్డి, ఎం రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-ఒంగోలు : బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్యయాదవ్ అధ్వర్యములో ఒంగోలులో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం పండుగ వాతావరణములో జరిగింది. ఈ సందర్భముగా యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ఇక్కడ ప్రజలు స్వచ్ఛందముగా ముందుకొచ్చి బీజేపీ సభ్యత్వము పొందటానికి పెద్ద ఎత్తున వచ్చారంటే నరేంద్ర మోదీ పరిపాలన పైన ఎంత విశ్వాసంగా ఉన్నారో చాలా స్పష్టముగా తెలుస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ పటిష్టముగా ఉంటేనే దేశ ప్రజలు సురక్షితముగా ఉంటారని. కావున ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 4 లక్షలమంది బిజెపి సభ్యత్వం తీసుకుంటారని ఆశాభావాన్ని వ్యక్త పరుస్తూ ప్రతి ఒక్కరూ 8800002024 కు మిస్డ్ కాల్ చేసి బిజెపి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కిసాన్ మోర్చ జాతీయ ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచము లోనే ఎక్కువ మంది సభ్యులు కలిగిన ఏకైక అతి పెద్ద రాజకీయ పార్టీ బిజెపి అని. బిజెపి అంటే కుటుంబ కుల పార్టీ కాదని ఈ పార్టీ లో ఉన్నవారికి దేశము ఫస్ట్ పార్టీ తరువాతనే కుటుంబము అనుచెప్పే ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభించిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-గిద్దలూరు : జాతీయ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు గిద్దలూరు పట్టణములో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు సభ్యత్వ నమోదులో పార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలి అని అంతే కాకుండా జిల్లాలో గిద్దలూరు అసెంబ్లీ సభ్యత్వాలు మొదటి స్థానములో నిలపడానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, రాష్ట్ర బీసీ 56 సంఘాల కన్వీనర్ కె సుబ్బారాయుడు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, సీనియర్ నాయకులు కమలా పాటి చంద్ర మోహన్, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, గిద్దలూరు పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, రాచర్ల మండల అధ్యక్షులు ఎం రాజగోపాల్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఏం వి రమణ, పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

వాటర్ బాటిల్స్ పంపిణీ

విశాలాంధ్ర-చీమకుర్తి : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాంనగర్లో బుధవారం లైన్స్ క్లబ్ అధ్యక్షులు విద్యార్థిని విద్యార్థులకు వాటర్ బాటిల్స్, పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ఎ.వీరారెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యమ్. వెంకట్రావు, పాఠశాల ఉపాధ్యాయురాలు గద్దం శ్రీదేవి, ఎస్సై నసీమా భాను పాల్గొన్నారు.

అధికారులను సన్మానించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-దాచేపల్లి: పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా గుత్తి వెంకట్రావు, నగర పంచాయతీ కమిషనర్‌గా ఎంవీ అప్పారావు తాజాగా విధుల్లో చేరిన విషయం విదితమే. దాంతో సీపీఐ నాయకులు బుధవారం వారిద్దరినీ వేర్వేరుగా కలిసి ఘనంగా సన్మానించారు. వారిలో మందపాటి రమణారెడ్డి, కొమెర వెంకట్రావు, వేముల వెంకటరెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, యడ్ల భాస్కర్ ఉన్నారు.

మానవత్వం చాటుకున్న పరాశక్తి సిమెంట్ యాజమాన్యం

విశాలాంధ్ర-రెంటచింతల: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ధాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపు నివ్వడంలో పరాశక్తి సిమెంట్ యాజమాన్యం తక్షణమే స్పందించింది. ఈ మేరకు బుధవారం వివిధ వాహనాల్లో సరుకులను తీసుకెళ్లి గుంటూరు-కలెక్టరేట్ రెవెన్యూ అధికారి వినాయకానికి అందచేశారు. తహశీల్దార్ కరుణకుమార్, ఫ్యాక్టరీ ఉన్నతోద్యోగి కీసర వేణుగోపాలరెడ్డిలు 4వేల వాటర్ బాటిళ్లు, 5 వేల బిస్కట్ ప్యాకెట్లు, 100 దుప్పట్లను అందించారు.

వరద విపత్తు పేషంట్స్‌కు జీజీహెచ్‌లో ప్రత్యేక వార్డు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వరద విపత్తు పేషంట్స్‌కు గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రిలో అత్యవసర ఆరోగ్య సేవలను అందించేందుకు ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్టు జీజీహెచ్ ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధీర్ బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసుపత్రిలో 20 పడకలతో ప్రత్యేక వార్డును అత్యవసరంగా అందుబాటులో ఉంచామన్నారు. రోగులకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వెంటనే ఈ వార్డుకు తరలించి వైద్య సేవలు అందిస్తామని, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ఆసుపత్రికి రావాలని సూచించారు.

టిడ్కో గృహాలను చుట్టుముట్టిన నీరు

విశాలాంధ్ర-తుళ్లూరు: అమరావతి రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం మందడం గ్రామంలోని టిడ్కో గృహాల్లోకి వరద నీరు చుట్టిముట్టింది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే నీరు పోయే మార్గాన్ని చూడాలని టిడ్కో గృహాల వాసులు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా బ్లీచింగ్ చల్లి శుభ్రపరచాలని అధికారులను కోరారు.

పీజీ అడ్మిషన్ల సీట్లు కేటాయింపు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సైన్సు, ఆర్ట్స్ కళాశాలల్లో ఆయా విభాగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల సీట్లను ఉన్నత విద్యా మండలి కేటాయించింది. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్ల భర్తీకి నిర్వహించిన ఏపీ పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2024 ద్వారా ఈ సీట్లు భర్తీ జరిగింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ ప్రవేశాలను చేపట్టారు. అయితే సీట్లు పొందిన విద్యార్థులకు ఈ నెల 10వ తేదీ వరకు ఆయా విభాగాల్లో చేరేందుకు పీజీ సెట్ కన్వీనర్ అవకాశం కల్పించారు. డాక్టర్ పి.బ్రహ్మాజీరావు కళాశాలలో సీట్ల భర్తీ సంతృప్తికరంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానది ఉప్పొంగి వరద ఉధృతంగా ప్రవహించడంతో పెద్దవడ్లపూడి, చిన్నవడ్లపూడి పొలాలు పూర్తిగా నీట మునిగాయని సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. బుధవారం సీపీఐ నాయకులు రైతు సంఘం నాయకులతో కలిసి పెద వడ్లపూడి, చిన్న వడ్లపూడి ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామల్లోని రైతులు, కౌలు రైతులను కలుసుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ కృష్ణానది వరద ఉధృతంగా ప్రవహించడంతో పెద్దవడ్లపూడి, చిన్న వడ్లపూడి గ్రామల పొలాల రైతులు పంట పూర్తిగా నష్టపోయారని అన్నారు. రైతులు తమ గోడును సీపీఐ నాయకులు, రైతు సంఘం నాయకుల ముందు విన్నవించుకున్నారు. ప్రధాన పంటలైన పసుపు, అరటి, కంద, మినుము, వంగతోట, క్యాలీఫ్లవర్, దొండ పందిళ్లు వంటి పంటలు నీటిపాలయ్యాయని అన్నారు. ముఖ్యంగా కాలవల్లో నీటిపారుదల లేక ఇలా పంట పొలాల్లోకి నీరు వచ్చి వర్షాలు వచ్చినప్పుడు రైతులు నష్టపోతున్నారని అన్నారు. పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి, నష్టపరిహారం అంచనా వేసి, రైతులకు పరిహారం ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. నియోజకవర్గంలో వేలాది ఎకరాలు నీట మునిగాయని, వర్షాలు ఆగి నాలుగు రోజులు కావస్తున్నా పొలాల్లో నీరు అలానే ఉండిపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టాన్ని చవిచూస్తున్నారని ఆవేదన చెందారు. దీనికి కారణం కాలవల్లో పూడిక తీయకపోవడమేనని అన్నారు. అధికారులు స్పందించి తక్షణమే నీరు పోయే మార్గం చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, రైతు సంఘం నాయకులు జవ్వాది సాంబశివరావు, పొదిలి మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

విపత్తుతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

ఎమ్మెల్యే సుజనా చౌదరి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రకృతి విపత్తుతో రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. ఈ ప్రకృతి విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించడానికి కేంద్రంలో నాలుగు విభాగాల సభ్యులు సమీక్ష నిర్వహించి తగు నిర్ణయం తీసుకుంటారని ఆయన తెలిపారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా సభ్యత్వ ప్రముఖ్ పాలపాటి రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర అధ్యక్షతన బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుజనా చౌదరి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమకు చేతనైనంత వరకు వరద బాధిత ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నామని చెప్పారు. సంస్థాగత సభ్యత్వ నమోదులో మహిళలు, యువతను ఎక్కువ సంఖ్యలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్, భీమినేని చంద్రశేఖర్, ఈదర శ్రీనివాసరెడ్డి, చరక కుమార్ గౌడ్, జగ్గారపు శ్రీనివాసరావు, పద్మనాభం, మంత్రి సుగుణ, దానబోయిన శివయ్య, ఏలూరి లక్ష్మి, మేరీ సరోజినీ, తుల్లిమిల్లి రామకృష్ణ, నడ్డి నాగమల్లేశ్వరి యాదవ్, తుళ్ళిమిల్లి శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అస్నా తుఫాను వరదల వలన అంటువ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన సంస్థ కార్యాదర్శి కొండా శివరామిరెడ్డి కోరారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'వానలు, వరదలతో అతలాకుతలమవుతున్న రాష్ట్రం-ప్రజలు-ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం'అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ మునిగిపోయిన ఇళ్లు, కట్టుబట్టలతో మిగిలిన ప్రజలు, చెరువులను తలపిస్తున్న పంట పొలాలు, దారులన్నీ ఏరులుగా మారి ఉండటం లాంటి పరిస్థితులు హృదయ విదారకంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. న్యాయవాది అవధానుల హరి మాట్లాడుతూ కాలం చెల్లిన డ్రైనేజీ వ్యవస్థలకు తోడు జనవసరుల ఆక్రమణల కారణంగా కొద్దిపాటి వానలకే పట్టణాలు మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వరద బాధితులకు ఎన్జీఓలు, ప్రైవేట్ సంస్థలు ఉదారంగా సాయపడాలని కోరారు. ఈ సమావేశంలో రవిబాబు, సీహెచ్.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు బాసటగా

శరణాగతి గోష్ఠి



విశాలాంధ్ర-తెనాలి : చిన్న జీయర్ స్వామి సంకల్పంతో తెనాలి శరణాగతి గోష్ఠి వ్యవస్థాపకులు నరేంద్ర రామానుజ స్వామి పర్యవేక్షణలో కృష్ణా పరీవాహక వరద బాధితులకు అన్నప్రసాదం బుధవారం పంపిణీ చేశారు. వరద ముంపునకు గురైన కొల్లిపర మండలం తూములూరు, అన్నవరపు లంక, కొల్లూరు మండలం ఈపూరు లంక గ్రామ ప్రాంతాల ప్రజలకు ఉదయం మరియు సాయంత్రం 5 వేల మందికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. తన్నీరు సీతారామయ్య, విష్ణుమొలకల వాలేశ్వరరావు, మంగమూరి సురేంద్ర, బందారు వాసుబాబు, ఈదర కోటేశ్వరరావు, పూషడపు శివనాగ మల్లేశ్వరరావు, బర్మా రామకోటేశ్వరరావు, తన్నీరు శివశంకర్, చుక్కా భాను ప్రసాద్, నాగినేని సురేష్ పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గుంటూరు :వరద బాధితుల సహాయార్థం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అన్నారు. బుధవారం నరెడ్కో గుంటూరు జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి కలెక్టర్‌కు రూ.10 లక్షల విరాళం చెక్కును, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సీతారామయ్య రూ.10 వేలు విరాళం అందించారు.

టీడీపీ నేతలపై దాడి కేసులో 9 మంది అరెస్ట్

విశాలాంధ్ర-మాచర్ల: గత సంవత్సరం టిడిపి నేతల పై దాడికి పాల్పడిన కేసులో 9 మందిని అరెస్టు చేసినట్లు టౌన్ సీఐ ప్రభాకర్ రావు తెలిపారు. బుధవారం సిఐ ప్రభాకర్ రావు మాట్లాడుతూ పట్టణంలోని పాత మాచర్ల జండా చెట్టు ప్రాంతంలో గతేడాది మార్చిలో టీడీపీ నాయకులపై వైసీపీ వర్గానికి చెందిన 19 మంది దాడికి పాల్పడినట్లు తెలిపారు. ఈ కేసులో 10మంది నిందితులు పరారీలో ఉండగా 9 మందిని అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పోషకాహార మాసోత్సవాల ర్యాలీ

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని పుచ్చనూతల సచివాలయ పరిధిలో గల రవ్వవరం గ్రామంలో బుధవారం పోషకాహార మాసో ఉత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు వినుకొండ సిడిపిఓ ఎం అనురాధ ఆధ్వర్యంలో పోషకాహార మాస ఉత్సవాల ర్యాలీ కార్యక్రమానికి నూజెండ్ల సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విన్యాసమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గల్లా కృష్ణారావు పాల్గొని పోషక ఆహార విలువలు గురించి గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు. రవ్వవరం సచివాలయం సిహెచ్ఓ తిరుపతమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీరాజ్యం, నాగవల్లి, లలిత కుమారి, సుబ్బమాంబ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

బాధితులకు పెమ్మసాని ఫౌండేషన్ చేయూత

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వరద బాధితులకు పెమ్మసాని ఫౌండేషన్ చేయూతనిస్తోంది. ఇళ్లు నీట మునిగి పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్న వారికి మేమున్నామనే భరోసా ఇస్తోంది. పెమ్మసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెమ్మసాని రవిశంకర్ స్థానిక ఎమ్మెల్యే తాడికొండ శ్రావణ్ కుమార్‌తో కలిసి తాడికొండ నియోజకవర్గంలో రెండు వేల మందికి రగ్గులు బుధవారం పంపిణీ చేశారు. తొలుత వెంకటపాలెం ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్ పునరావాస కేంద్రానికి చేరుకున్న రవిశంకర్ అక్కడ వరద బాధితులతో మాట్లాడారు. వరద బాధితుల సహాయార్థం పెద పరిమికి చెందిన టీడీపీ నేత కాపూరి దాసు రూ.50 వేలు చెక్కు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు మండల పార్టీ ప్రెసిడెంట్ తనెకుల వెంకట సుబ్బారావు, పార్టీ సీనియర్ నేతలు బెల్లంకొండ నరసింహారావు, బెజవాడ రమేష్‌తో పాటు స్థానిక మండల, గ్రామ స్థాయి టిడిపి నేతలు కూడా పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు ప్రభుత్వం ఆదుకుంటుంది : కలెక్టర్

విశాలాంధ్ర-పెదకాకాని: వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ప్రజాలెవరు అధైర్య పడవద్దని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ పేర్కొన్నారు. బుధవారం పెదకాకాని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ నాగలక్ష్మీ సందర్శించారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్ట అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎంపీడీవో మల్లేశ్వర రావు, తహశీల్దార్ కృష్ణకాంత్, విలేజ్ సెక్రెటరీ రాజారావు, పీహెచ్‌సీ డాక్టర్ రామాంజనేయ రెడ్డి, మురళి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రజల సమస్యల పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు పార్టీ నాయకులు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను సేకరిస్తూ వారి సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతారని ఆయన తెలిపారు. భారతీయ జనతా పార్టీపై ప్రజలలో మరింత నమ్మకం చేకూరేలా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఎంతో గర్వంగా ఉండాలని, తాను కూడా రెండోవ సారి సభ్యత్వం తీసుకున్నానని తనకెంతో గర్వంగా ఉందని చెప్పారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లాలో నియోజకవర్గాలలోని అన్ని వార్డులలో, అన్ని పంచాయతీలలో, అన్ని గ్రామాలలో అత్యధికంగా పార్టీ సభ్యత్వాలు చేయించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ప్రధాన కేంద్రంలో ప్రధాన రహదారి వెంబడి జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటుకు, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, బిజెపి యువమోర్చ అధ్యక్షుడు కృష్ణ చైతన్య, పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్, కొర్రా రామకృష్ణ, జగన్నాథ శాస్త్రి, అనిల్, బాబు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - చీరాల : గర్భిణీ స్త్రీలు బలవర్ధక ఆహారం తీసుకోవాలని సిడిపిఓ సుచిత్ర అన్నారు. పౌష్టికాహార మాసోత్సవంలో భాగంగా చీరాల ఉజలిపేట అంగన్వాడీ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించారు. గర్భవతులు, బాలింతల హీమోగ్లోబిన్ శాతన్ని పరిశీలించి వారు తీసుకోవలసిన ఆహారం, ఐరన్ ఫోలిక్ ఆసిడ్ టాబ్లెట్స్, పిల్లలకు వేయించవలసిన టీకాల గురుంచి అవగాహన కల్పించారు. ఆరు నెలలు నిండిన వెంటనే పిల్లలకు పెట్టవలసిన అనుబంధ పోషకాహారంపై బాలింతలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆరు నెలలు నిండిన పాపకు అన్నప్రాసన కార్యక్రమాన్ని అంగన్వాడీ సెంటర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వై జర్‌కు ముద్వతి, ఏఎన్ఎం అవుల కళ్యాణి, అంగన్వాడీ కార్యకర్త కళావతి, గర్భ వతులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

బాధితులకు రూ.50 వేల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - యద్దనపూడి : విజయవాడ వరద బాధితులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు పూనూరు గ్రామ టీడీపీ, జనసేన, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో రూ.50,000 ఆర్థిక సహాయం అంద జేశారు. ఆ మొత్తంను మండల టీడీపీ నాయకులు వెంకటస్వామికి అందజేయగా, ఆయన ఎమ్మెల్యేకి అందజేస్తామని తెలిపారు. అనంతరం వరద బాధితులకు ఆహార పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరపనేని వాసు, వంకాయలపాటి సుబ్బారావు దరువురి వీరయ్య చౌదరి, వరద, బట్టు శ్రీనివాసరావు, వీరాస్వామి, షేక్ బాషా, పోతురాజు, రాఘవ ఆసితోష్, సుదీర్, బత్తులు సుబ్బారావు, కోటగిరి రామకృష్ణ జెట్టి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే ఆటోలు సీజ్

జిల్లా ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : నిబంధనలు పాటించకుంటే ఆటోలను సీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ దామోదర్ హెచ్చరించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలపై ఒంగోలు నగరంలోని ఆటో డ్రైవర్స్ యజమానులకు బుధవారం పోలీస్ కల్యాణ మండపంలో జిల్లా ఎస్పీ దామోదర్ అవగాహన కల్పించి వారికి పలు సూచనలు చేశారు. ఆటో డ్రైవర్ల ట్రాఫిక్ పరమైన సమస్యలు, అదేవిధంగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లు వారి యొక్క సంక్షేమం కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మరియు కొత్త వాహన చట్టాలపై కూడా అవగాహన కల్పించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క మనిషిలో ఆత్మ గౌరవం ఉండాలని, ఆటో డ్రైవర్ల వృత్తిని జాగ్రత్తగా, గౌరవంగా నిర్వహించాలని, ఆటో డ్రైవర్లు నిబంధనలు మేరకు నడుచుకుంటే రహదారి ప్రమాదాలు తగ్గడమే కాకుండా చాలా వరకు ట్రాఫిక్ అవాంతరాలు ఉండవన్నారు. ఆటో డ్రైవర్లు రోడ్డు సేఫ్టీ మరియు ట్రాఫిక్ రూల్స్ అవగాహనతో ఉండి ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను, రోడ్డు ట్రాఫిక్ సంజ్ఞలను పాటించాలన్నారు. డ్రైవ్ చేసే ఆటోలకు రిజిస్ట్రేషను పత్రం, డ్రైవింగు లైసెన్సు, ఇన్సూరెన్సు, కాలుష్యం నియంత్రణకు పొల్యూషను ధృవ పత్రం తప్పనిసరిగా కల్గి ఉండాలన్నారు. ఆటో డ్రైవర్లు తప్పకుండా యూనిఫాం ధరించాలని, ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని, నిర్లక్ష్యంగా, సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి, అతి వేగంగా మరియు ఓవర్ లోడుతో ఆటోలు నడపరాదన్నారు. ముఖ్య కూడళ్ళలో ఆటోలను అస్తవ్యస్తంగా నిలిపి ఇతర వాహనాల రాకపోకలకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆటోలను పార్కింగ్ ఏరియాల్లో సక్రమంగా క్రమ పద్ధతిలో నిలుపుకోవాలన్నారు. ఆటోలకు నెంబర్ ప్లేట్లు యం.వి యాక్ట్ నిబంధనల ప్రకారం ఉండాలని, ప్రతి ఒక ఆటో విధిగా పోలీస్ ఐడెంటిఫికేషన్ నెంబర్ మరియు రేడియం స్టిక్కర్స్ కలిగి ఉండాలని, ఎవరైనా వస్తువులు ఆటోలో మర్చిపోతే వెంటనే స్థానిక పోలీసులకు అప్పగించాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, మన మీద కుటుంబం ఆధారపడి ఉంటుందని దృష్టిలో ఉంచుకొని ప్రతీ ఆటో డ్రైవరు రహదారి భద్రత నియమాలు పాటించాలి. రహదారి భద్రత మనందరి భాద్యత అని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా, ఆటోల్లో ప్రయాణించే మహిళలు, పిల్లలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా లేదా ఇతర చట్టవ్యతిరేక/అసాంఘిక పనులకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీ అందరి యొక్క సహకారంతో ట్రాఫిక్ సమస్యలు మరియు నేరాలు జరగకుండా చూడవచ్చని, ఏవైనా చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలు, అనుమానిత వ్యక్తులపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112/100 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమ నిబంధనలపై ఆటో డ్రైవర్లతో జిల్లా ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు.

వరద బాధితులకు 'పేస్' ఆపన్న హస్తం

విశాలాంధ్ర-ఒంగోలు : పేస్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం నాడు విజయవాడ వరద బాధితులకు ఆహారం మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ, ఇటీవల సంభవించిన వరదల వలన విజయవాడలోని ముంపుకు గురైన ప్రజల కోసం దాదాపు 5000 మందికి సరిపడు పులిహార ప్యాకెట్స్ మరియు వాటర్ బాటిల్స్ ని వరద బాధితులు కు అందే విధంగా బుధవారం సాయంత్రానికి విజయవాడ చేరుకునేలా అన్ని రకాలుగా ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ ఆహార పంపిణీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ ఆఫ్ అకాడమిక్స్ సి వి సుబ్బారావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే రూప అక్కేష్, వివిధ విభాగాధిపతులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు : రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని ఒంగోలు నగరంలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఒంగోలు నగరంలో పార్టీ కార్యాలయం నందు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు అధ్యక్షతన మున్సిపల్ కార్పోరేషన్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ మరియు డిఎంహెచ్ఓ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలం దృష్టిలోపెట్టుకొని అందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని కోరారు. ఒంగోలు కార్పోరేషన్‌లో పారిశుద్ధ్యం, శానిటేషన్ సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశం ఇవ్వడం జరిగినది. వరద మొంపు లేకుండా పోతురాజు కాలువ పూడిక తీసివేతను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరావు, డిప్యూటీ మేయర్, అధికారులు, కార్పోరేటర్లు, నగర పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.